



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229








ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 17 ఎడిటర్ : పాలగోని రాజేష్ శనివారం 08 -02-2025 పేజీలు : 4 వెల : 4-00




2లో

### మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారు

- 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో పర్యటన
-12, 13 తేదీల్లో అమెరికాలో టూర్



2లో

### ఎయిమ్స్ అభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందిస్తాం

-ఎయిమ్స్ డైరెక్టర్ కు వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ



2లో

### ప్రధాని మోదీతో హీరో నాగార్జున కుటుంబం భేటీ

# నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

- దేశానికి వెన్నెముకలాంటి రైతుకే భరోసా కరువు
- పార్టీ ఫిరాయింపులపై సుప్రీం మొట్టికాయలు
- తెలంగాణలో ఉప ఎన్నికలు ఖాయం
- విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి కేటీఆర్


మిగతా 2లో






### ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు పస్తులు


2లో


నాణ్యమైన భోజనం పెట్టలేని స్థితిలో కాంగ్రెస్ సర్కార్
ఒక్కపూట ఫొటోలకు ఫోజులివ్వడం కాదు...
నిత్యం మధ్యాహ్న భోజనంపై దృష్టిపెట్టు..
ఎక్స్ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై కేటీఆర్ ఫైర్

హైదరాబాద్, సూర్యటుడే న్యూస్:నమ్మినందుకు ప్రజలను, రైతులను తెలంగాణ ప్రభుత్వం నట్టేట ముంచిందని, ఇప్పటి వరకు 420 మంది రైతన్నల బలవన్మరణం చేసుకున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. దేశానికే వెన్నుముకైన రైతులకు... కుటిల కాంగ్రెస్ పాలనలో వరుస వెన్నుపోట్లు పొడుస్తున్నారని, ఓట్లనాడిచ్చిన హామీలకు లెక్కలేనన్ని తూట్లు పొడుస్తున్నారని దుయ్యబట్టారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పంజాబ్‌నే తలదన్నే స్థాయికి తెలంగాణను తీసుకువస్తే.. ఇప్పుడు పెట్టుబడికి పత్తాలేదు.. దిగుబడికి దిక్కులేదంటూ ఆయన విమర్శించారు. రుణమాఫీని ఆగంచేసి.. పెట్టుబడి సాయానికి పాతరేసి.. ముంచేరోజులు తేవడంవల్లే ఈ అనర్థాలని కేటీఆర్ అన్నారు. చలనం లేని సీఎం, బాధ్యత లేని సర్కారు వల్లే.. మళ్లీ తెలంగాణ పల్లె కన్నీరుపెడుతోందన్నారు. మళ్లీ మరణమృదంగం మోగుతోందని.. ఈ ప్రభుత్వానికి చేతనైతే.. ఇకనైనా సాగు సంక్షోభాన్ని తీర్చాలని.. అన్నదాతల ఆత్మహత్యల పరంపరను ఆపాలని కేటీఆర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాగా పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై

# ఓటర్లలో జాబితాలో అవకతవకలు

### ఓటు కోసం చేసుకున్న వారికంటే జాబితాలో ఎక్కువ : రాహుల్‌గాంధీ



న్యూఢిల్లీ,సూర్యటుడే న్యూస్ ఓటర్ల జాబితాలో ఎన్నో అవకతవకలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఓటు కోసం నమోదుచేసుకున్న వారిసంఖ్య కంటే ఎక్కువమందిని ఎన్నికల సంఘం చూపిస్తోందన్నారు. మహారాష్ట్రలో ఇటీవల జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓటర్ల జాబితాపై తాము అధ్యయనం చేశామని, ఎన్నో అవకతవకలు బయటపడ్డాయన్నారు. ఎన్సీపీ(శరద్ పవార్), శివసేన(ఉద్ధవ్) పార్టీ నేతలతో కలిసి రాహుల్ గాంధీ ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. నమోదు చేసుకున్న ఓటర్లతో పోలిస్తే ఎన్నికల సంఘం ప్రకటించిన జాబితా ఎక్కువగా ఉందన్నారు. ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాము ఎన్నికల సంఘానికి ఎన్నోసార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదన్నారు.


మిగతా 2లో


# మంత్రివర్గ విస్తరణ అంతా అధిష్టానం అభీష్టమే

-పార్టీ ఎప్పుడు ఏది చేయాలో అధిష్టానం నిర్ణయిస్తుంది
-ఇక్కడ తన ప్రమేయం ఏదీ ఉండదన్న సిఎం రేవంత్




2లో


# పిసిసి కార్యవర్గం కూర్పుపై కెసి వేణుగోపాల్ చర్చలు

విడివిడిగా తెలంగాణ నేతలతో సుదీర్ఘంగా సమాలోచన

చివరగా సిఎం రేవంత్ రెడ్డితో పలు అంశాలపై చర్చ






న్యూఢిల్లీ,సూర్యటుడే న్యూస్ పీసీసీ కార్యవర్గం కూర్పుపై తెలంగాణ అగ్రనేతలతో ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సుదీర్ఘ చర్చలు జరిపారు. అందులోభాగంగా రాష్ట్రానికి చెందిన ముఖ్య నేతలతో కేసీ వేణుగోపాల్ విడివిడిగా చర్చలు జరిపారు. ఆ క్రమంలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలతో ఆయన భేటీ అయ్యారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డితో కేసీ వేణుగోపాల్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలు వీరిద్దరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. పీసీసీ కార్యవర్గాన్ని ఒకటి లేదా రెండో రోజుల్లో ప్రకటించే అవకాశమున్నట్లు సమాచారం. మరోవైపు పీసీసీలో నలుగురు కార్యనిర్వాహక అధ్యక్షులు ఉండ వచ్చున్న కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేశాయి.


మిగతా 2లో


# కీలక వడ్డీరేట్లపై ఆర్‌బిఐ సంచలననిర్ణయం

- చాలాకాలం తరవాత రెపోరేటు 0.25 శాతం మేర తగ్గింపు
- దవ్య పరపతి విధాన కమిటీ కీలక నిర్ణయం
- వివరాలు వెల్లడించన ఆర్‌బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా

ముంబై,సూర్యటుడే న్యూస్విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ ఎట్టకేలకు సవరించింది. రెపో రేటును 0.25 శాతం మేర తగ్గించింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన కమిటీ నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడించారు. దీంతో రెపో రేటు 6.50 శాతం నుంచి 6.25 శాతానికి దిగొచ్చింది. వడ్డీ రేట్లను సవరించడం రెండేళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం. మే 2023 తర్వాత నుంచి కీలక వడ్డీ రేట్లను ఆర్‌బీఐ యథాతథంగా ఉంచుతూ వస్తోంది. దాదాపు ఐదేళ్ల తర్వాత రెపో రేటును తగ్గించడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. చివరగా కొవిడ్ పరిణామాలతో 2020 మే నెలలో రెపో రేటును 40 బేసిస్ పాయింట్ల మేర





మిగతా 2లో


ఆర్‌బీఐ తగ్గించింది. ఆ తర్వాత రష్యా-ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో వడ్డీ రేట్లను పెంచే ప్రక్రియను ప్రారంభించింది.

# నమ్మి ఓటేస్తే నట్టేట ముంచిన రేవంత్

(మొదటి పేజి (తరువాయి)

వేటు తప్పదని, తెలంగాణలో ఉప ఎన్నికలు రావాలని ప్రజలు కోరుకుంటున్నారని కేటీఆర్ అన్నారు. గురువారం పార్లమెంట్ ఎదుట విజయ్ చౌక్ వద్ద కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఇటీవలే సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసిందని, వారికి నోటీసులు ఇచ్చిందని ఆయన గుర్తు చేశారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై వేటు పడేలా సుప్రీంకోర్టులో కొట్లాడతామన్నారు. అంతకుముందు ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీలతో కేటీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం సమావేశమైంది. సిరిసిల్ల వరకు నిర్మాణమవుతున్న జాతీయ రహదారి 365-బీని వేములవాడ నుంచి కోరుట్ల వరకు విస్తరించాలని గడ్కరీని కోరామన్నారు. మిడ్ మానేరు మీదుగా రోడ్ కమ్ రైల్ బ్రిడ్జిను ఏర్పాటు చేసి వేములవాడ మీదుగా కోరుట్లలో జాతీయ రహదారి 63ని దానితో అనుసంధానం చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ యూనివర్సిటీలను గవర్నర్ల రూపంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా తన అధీనంలోకి తీసుకోవడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని కేటీఆర్ అభిప్రాయపడ్డారు. యూనివర్సిటీ వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను గవర్నర్లకు అప్పగించడం సరికాదన్నారు. దేశంలో రాష్ట్రాల హక్కులను హరిస్తూ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిబంధనలు తెస్తే సహించేది లేదన్నారు. యూజీసీ నిబంధనల్లో మార్పులపై బీఆర్ఎస్ నేతృత్వంలోని ఆరు పేజీలతో కూడిన విద్యారంగ నిపుణుల సలహాలు, సూచనలను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు కేటీఆర్ అందజేశారు. రాష్ట్రాల స్వయం ప్రతిపత్తి హక్కులకు భంగం వాటిల్లకుండా యూజీసీ నూతన నిబంధనలు రూపొందించాలని కేటీఆర్ కోరారు. కేంద్రమంత్రులను కలిసిన బీఆర్ఎస్ బృందంలో ఎంపీలు సురేష్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, దామోదర్ రావు, పార్థసారథి రెడ్డి, ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సంజయ్ కుమార్ తదితరులున్నారు. రాష్ట్ర సచివాలయంలోనే కాక గ్రామ సచివాలయాల్లో కూడా పాలన పడకేసిందని, ప్రజల కష్టాలు తీరేదెలాగంటూ కేటీఆర్ ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలన పల్లె ప్రజలకు కష్టాలు తెచ్చిందన్నారు. సీఎం ఇప్పటికైనా మొద్దునిద్ర వీడాలని, గ్రామాల్లో సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు

## ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలు పస్తులు

హైదరాబాద్,ఫిబ్రవరి7 ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన భోజనం అందించడం లేదని, పిల్లలను పస్తులు ఉంచుతున్నారంటూ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డిపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏకంగా ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గ లోనే విద్యార్థులు ఆకలితో అలమటిస్తున్నారంటే, ఇక మంత్రుల నియోజకవర్గాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదని ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపడంపై ఉన్న శ్రద్ధ చిన్నపిల్లలకు భోజనం అందించడంలో సీఎంకు లేదంటూ విమర్శించారు. ఇదేనా ప్రజాపాలన అంటూ ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాగా, మహబూబ్‌నగర్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం నాచారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం అందించడం లేదంటూ పలు వార్తపత్రికలు ప్రచురించాయి. ఉపాధ్యాయులు, మధ్యాహ్న భోజన కార్మికలకు వివాదం తలెత్తడంతో పిల్లలకు అన్నం పెద్దలేదన్న వార్తలు వెలువడ్డాయి. కొన్ని నెలలుగా బిల్లులు చెల్లించకపోవడంతో విద్యార్థులకు కార్మికులు అరకొరగా భోజనం అందిస్తున్నారు.

## పిసిసి కార్యవర్గం కూర్పుపై కెసి వేణుగోపాల్ చర్చలు

(మొదటి పేజి (తరువాయి)

వీరి నియామకాల్లో సామాజిక సమతుల్యం పాటించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ నలుగురిలో ఒకరు మాదిగ, ఒకరు ముస్లిం, ఒకరు లంబాడి, ఒకరు రెడ్డి వర్గాలకు కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం. అలాగే 15 నుంచి 20 మందిని పార్టీ ఉపాధ్యక్షులుగా నియమించే అవకాశముంది. అదే విధంగా పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులపై కూడా నేతలు ఈ సందర్భంగా కసరత్తు చేస్తున్నారు. అయితే ఈ సమావేశంలో కేబినెట్‌లో మార్పులపై ఎలాంటి సమాలోచనలు జరపలేదని తెలుస్తోంది. ప్రస్తుతానికి మంత్రి వర్గ విస్తరణ లేదని ఆ పార్టీ ముఖ్య నేతలు సైతం పేర్కొంటున్నారు. మరోవైపు మంత్రివర్గం కూర్పుపై తెలంగాణ నేతల అభిప్రాయాలను సైతం పార్టీ అధిష్టానం నేతలు సేకరిస్తున్నట్లు ఓ చర్చ అయితే జరుగుతోంది. సీఎం రేవంత్, ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి ఉత్తమ్ కుమర్ రెడ్డిలతోపాటు తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల బాధ్యులు దీపాదాస్ మున్షిలతో ఆ పార్టీ అధిష్టానం ఒక్కొక్కరితో చర్చించి.. అభిప్రాయాలను సైతం సేకరించినట్లు ప్రచారం జరుగుతోంది. మంత్రివర్గ విస్తరణపై అధిష్టానం అభిప్రాయాన్ని మాత్రమే తీసుకుందని.. కానీ ఇప్పుడే విస్తరణకు అవకాశం మాత్రం లేదంటూ నేతలు ఈ సందర్భంగా స్పష్టం చేస్తున్నట్లు సమాచారం. గురువారం సాయంత్రం సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు దీపాదాస్ మున్షీ ఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అధిష్టానంతో వారు సమావేశమయ్యారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే నివేదికను సైతం ఆ పార్టీ అధిష్టానానికి అందజేసినట్లు సమాచారం.

ఈ నివేదికను శాస్త్రీయంగా, సమగ్రం రూపొందించామని వివరించారు. అలాగే ఎస్సీ వర్గీకరణ అంశంపై సబ్ కమిటీ, జ్యూడిషియల్ కమిటీ ఆమోదించిన తర్వాతే.. కేబినెట్ లో ఆమోద ముద్ర వేసినట్లు పార్టీ అధిష్టానానికి వీరు సోదాహరణగా వివరించారు. ఇంకోవైపు ఎస్సీ వర్గీకరణ అంశంపై రాష్ట్రవ్యాప్తంగా బహిరంగ సభలు నిర్వహించేందుకు కాంగ్రెస్ పార్టీ కసరత్తు చేస్తోంది. వెళ్తున్నారు.

# ఓటర్లలో జాబితాలో అవకతవకలు



(మొదటి పేజి (తరువాయి)

ఇప్పటికైనా ఎన్నికల సంఘం స్పందించి మహారాష్ట్రలో ఓటర్ల జాబితాలో అక్రమాలపై పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. మహారాష్ట్రలో లోక్‌సభ ఎన్నికలు జరిగిన తర్వాత భారీ సంఖ్యలో కొత్త ఓటర్లు నమోదయ్యారన్నారు. లోక్‌సభ ఎన్నికలు జరిగిన ఐదు నెలలకు శాసనసభ ఎన్నికలు జరగ్గా.. ఈ ఐదు నెలల్లో మహారాష్ట్రలో 39 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారన్నారు. 2019 విధానసభ ఎన్నికల తర్వాత నుంచి 2024 లోక్‌సభ ఎన్నికల వరకు 32 లక్షల మంది ఓటర్లు కొత్తగా నమోదుకాగా.. కేవలం ఐదు నెలల్లో 39 లక్షల మంది ఓటర్లు నమోదు కావడం ఏమిటని ప్రశ్నించారు. ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఇండియా కూటమి గెలిచిన నియోజకవర్గాల పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కొత్త ఓటర్లు అధికంగా నమోదయ్యారన్నారు. కేవలం ఇండియా కూటమిని ఓడించడానికి బీజేపీ ఎన్నికల సంఘం సహాయంతో సరికొత్త కుట్రకు తెరలేపిందన్నారు. అన్ని రాష్ట్రాల్లో ఇదే వ్యూహాన్ని బీజేపీ అమలు చేస్తోందన్నారు. భారీ సంఖ్యలో ఓటర్ల నమోదు వెనుక కుట్రదాగి ఉందని రాహుల్ గాంధీ ఆరోపించారు. మహారాష్ట్రలో గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి ఘన విజయం సాధించింది. లోక్‌సభ ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలుచుకున్న ఇండియా కూటమి అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవిచూసింది. తాజాగా మహారాష్ట్రలో ఎన్నికల జాబితాలో అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ ఆరోపించారు

. ఢిల్లీ ఎన్నికల ఫలితాలకు ఒకరోజు ముందు రాహుల్ ఈ వ్యాఖ్యలు చేయడం ఆసక్తి రేపుతోంది. ఇండియా కూటమి ఆరోపణలపై బీజేపీ ఎలా స్పందిస్తుందనేది వేచి చూడాలి.

## ఎయిమ్స్ అభివృద్ధికి పూర్తి సహకారాన్ని అందిస్తాం

అమరావతి, భీమోదయం:
ప్రతిష్టాత్మక మంగళగిరి ఎయిమ్స్‌ను దేశంలోనే అత్యున్నత స్థాయికి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం పూర్తి సహాయ సహకారాలందిస్తుందని తనను కలిసిన నూతన ఎయిమ్స్ డైరెక్టర్ ఆచార్య అహంతేమ్ శాంతాసింగ్ కువైద్య, ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ హామీ ఇచ్చారు. శుక్రవారం వెలగపూడి ఎపి సచివాలయంలో మంత్రిని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భౌగోళికంగా మంగళగిరిలోని సుందరమైన, ఆహ్లాదభరితమైన కొండల నడుమ ఎయిమ్స్ ను కేంద్రప్రభుత్వం నెలకొల్పిందన్నారు. 2018లో ప్రారంభమైన దీనికి గత ప్రభుత్వ హయాంలో మంచి నీటి సౌకర్యాన్ని కూడా కల్పించలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ సమస్యను పరిష్కరించిందని, అలాగే ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరాను కూడా కల్పించిందన్నారు.

## మంత్రివర్గ విస్తరణ అంతా అధిష్టానం అభీష్టమే

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. మంత్రి వర్గ విస్తరణ ఎప్పుడు ఉండాలి.. కొత్త మంత్రులుగా ఎవరు ప్రమాణం చేస్తారు అనేది హైకమాండ్ డిసైడ్ చేస్తుందని.. ఇందులో నా జోక్యం ఏమీ లేదని స్పష్టం చేశారాయన. ఢిల్లీలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియా చిట్ చాట్ లో ఈ వ్యాఖ్యలు చేశారు. మంత్రివర్గంలోకి ఎవరిని తీసుకోవాలనే విషయంలోనూ స్పందించారు. నేను ఎవర్నీ సిఫార్సు చేయలేదని వెల్లడించారు. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నానని.. పార్టీలో జరిగే ప్రతి విషయం అధిష్టానానికి తెలుసు అన్నారు. ఇప్పటి వరకు రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ కోరలేదని వివరణ ఇచ్చారు. రాహుల్ గాంధీతో తన అనుబంధం ఏంటో తెలియని వాళ్లే.. ఏదేదో మాట్లాడుతున్నారని వివరించారాయన. పని చేసుకుంటూ పోవటమే నాకు తెలుసు అని.. ప్రతి విషయానికి వివరణ ఇచ్చుకుంటూ వెళ్లను అంటూ స్పందించారాయన. తెలంగాణ కేబినెట్ విస్తరణ ఇప్పట్లో లేనట్టేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. తాను రాహుల్ ఇంటర్వ్యూ కోరలేదని కూడా అన్నారు. అయితే పిసిసి కూర్పు ఓ కొలిక్కి వచ్చినట్లేనని అన్నారు. 'మంత్రివర్గంలో ఎవరు ఉండాలో అధిష్ఠానానిదే తుది నిర్ణయం. నేను ఎవరి పేరు ప్రతిపాదించట్లేదు. ప్రతిపక్ష నేతలపై కేసుల విషయంలో చట్ట ప్రకారమే వెళ్తాం. త్వరగా అరెస్టు చేయించి జైలులో వేయాలనే ఆలోచన మాకు లేదు. సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా పనిచేస్తున్నాం. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని కులగణన సర్వే చేశాం. కులగణనతో ముస్లిం రిజర్వేషన్లకు శాశ్వత పరిష్కారం లభించినట్లు అయింది. పీసీసీ కార్యవర్గ కూర్పు కొలిక్కి వచ్చింది. దీనిపై ఒకట్రెండు రోజుల్లో ప్రకటన ఉంటుందని అన్నారు. రాహుల్ గాంధీ అపాయింట్‌మెంట్ నేను కోరలేదు. రాహుల్‌తో నా అనుబంధంపై తెలియనివాళ్లు మాట్లాడితే నాకేంటి? ప్రభుత్వం, పార్టీలో కీలక నిర్ణయాలు అధిష్ఠానం దృష్టిలో ఉంటాయి. పార్టీ, పార్టీ నేతల మనోభావాలకు అనుగుణంగానే ఉంటా. వ్యక్తిగత నిర్ణయాలు ఎప్పుడూ ఉండవు అని అన్నారు.. పార్టీ ఇచ్చిన పని పూర్తి చేయడమే నా లక్ష్యం. పని చేసుకుంటూ పోవడమే నాకు తెలుసు. ప్రతి ఒక్క విమర్శకు స్పందించాల్సిన అవసరం లేదు. కులగణనలో బీసీలు ఐదున్నర శాతం పెరిగారు.

## ప్రధాని మోదీతో హీరో నాగార్జున కుటుంబం భేటీ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 ప్రధాని నరేంద్ర మోదీతో టాలీవుడ్ హీరో అక్కినేని నాగర్జున ఫ్యామిలీ భేటీ అయింది. కుటుంబ సమేతంగా ప్రధాని మోడీని కలిసేందుకు అక్కినేని నాగార్జున, అమల, చైతన్య, శోభిత ధూళిపాళ్ల పార్లమెంటుకు వెళ్లారు. కాగా, హీరో నాగార్జున గతంలో పలుమార్లు ప్రధాని మోదీని కలిశారు. ఇటీవల టాలీవుడ్ దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావుపై నరేంద్ర మోదీ ప్రశంసలు కూడా కురిపించారు. భారతీయ సినిమాకు నాగేశ్వరరావు చేసిన కృషిని 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర కొనియాడారు. మోదీ చేసిన వ్యాఖ్యలకు హీరో నాగార్జున సోషల్ మీడియా వేదికగా స్పందించి ధన్యవాదాలు తెలిపారు.

# వేగవంతమైన పనితీరుతో సత్వర ఫలితాలు సాధిద్దాం

(మొదటి పేజి (తరువాయి)

స్పిరిట్ తో పనితీరుపై సమీక్షించుకుని పనిచేయాలన్నదే మా ఆలోచన. అందులో భాగంగానే ఫైళ్ల క్లియరెన్స్ లో మంత్రులకు ర్యాంకులు ఇచ్చాం. దస్త్రాల పరిష్కారంలో నిన్న విడుదల చేసిన ర్యాంకులు ఎవరినీ ఎక్కువ చేయడానికి కాదు, ఎవరినీ తక్కువ చేయడానికి కాదు. ఎవరు ఏ స్థానంలో ఉన్నారనేది చెప్పడం ద్వారా తమతో తాము పోటీ పడటంతో పాటు, ఒకరితో ఒకరు పోటీ పడి పనిచేయడానికి, పాలనలో వేగం పెంచేందుకు చేసిన ప్రయత్నమే ఇది. ఫైళ్ల క్లియరెన్స్ విషయంలో నేను కూడా నా స్థానాన్ని మరింత మెరుగుపరుచుకోవాల్సి ఉంది.

'పీపుల్ ఫస్ట్' విధానంతో నేను, నా కేబినెట్ సహచర మంత్రులంతా పనిచేస్తున్నాము. లక్ష్యాల సాధనకు అడుగులు వేస్తున్నాము. గ్రామ స్థాయిలో చిరు ఉద్యోగి నుంచి సీఎం వరకు అంతా కష్టపడి సమిష్టిగా పనిచేస్తేనే ప్రజల సమస్యలు, కష్టాలు తీర్చి సమస్యల సుడిగుండంలో ఉన్న రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలబెట్టగలం. ప్రతి ఒక్కరూ సానుకూల దృక్పథంతో శాఖల్లో అత్యున్నత ప్రతిభ చూపిస్తారని ఆశిస్తున్నానని మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

## మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి7 ప్రధాని నరేంద్ర మోదీ ఫ్రాన్స్, అమెరికా పర్యటనకు షెడ్యూల్ ఖరారైంది. ఈ నెల 10నుంచి 12వ తేదీ వరకు ఫ్రాన్స్‌లో; 12, 13 తేదీల్లో అమెరికాలో ఆయన పర్యటిస్తారని కేంద్ర విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వెల్లడించారు. పారిస్‌లో జరిగే కృత్రిమ మేధ సదస్సులో పాల్గొనేందుకు ఈ నెల 10వ తేదీన మోదీ ఫ్రాన్స్‌కు బయల్దేరి వెళ్లనున్నారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తో కలిసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహిస్తారని తెలిపారు. కెడారచీ థర్మో న్యూక్లియర్ ఎక్స్‌పెరిమెంటల్ రియాక్టర్‌ను ప్రధాని పరిశీలించ నున్నారని మిస్రీ తెలిపారు. అనంతరం 12వ తేదీ సాయంత్రానికి వాషింగ్టన్ డీసీకి చేరుకోనున్న మోదీ.. 13వ తేదీన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తో భేటీ అవుతారని సమాచారం. డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భేటీ కాబోతున్న ప్రధాని మోదీ.. ఈ సందర్భంగా ఆయనతో పలు అంశాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశముంది. పలు దేశాలపై ట్రంప్ టారిఫ్‌లు విధిస్తున్న నేపథ్యంలో మోదీ అమెరికా పర్యటన ప్రాధాన్యం సంతరించుకుంది.

# కీలక వడ్డీరేట్లపై ఆర్‌బిఐ సంచలన నిర్ణయం

(మొదటి పేజి (తరువాయి)

అనంతరం 2023 మే నెల నుంచి కీలక రేట్లను స్థిరంగా ఉంచుతూ వచ్చిన కేంద్ర బ్యాంకు.. తాజాగా 25 బేసిస్ పాయింట్లను తగ్గించింది.

ఈ తగ్గింపుతో గృహ, వాహన రుణాలపై వడ్డీ రేట్లు తగ్గే అవకాశం ఉంది. ఆర్‌బీఐ గవర్నర్‌గా సంజయ్ మల్హోత్రా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వహించిన తొలి పరపతి విధాన సమీక్ష ఇది. ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంలోని కీలక అంశాలు ఇలావున్నాయి

ఈ ఏడాది మార్చితో ముగిసే 2024-25 ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.4శాతం ఉంటుందని కేంద్ర బ్యాంకు అంచనా వేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో వృద్ధి రేటు 6.7శాతం, రెండో త్రైమాసికంలో 7శాతం, మూడో క్వార్టర్‌లో 6.5శాతం, నాలుగో త్రైమాసికంలో 6.5శాతం ఉండొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.8శాతంగా ఉండొచ్చు. ఆహార ద్రవ్యోల్బణం తగ్గొచ్చు. 2025-26లో రిటైల్ ద్రవ్యోల్బణం 4.2శాతంగా నమోదవ్వొచ్చు.కమర్షియల్ బ్యాంకుల ఆర్థిక స్థితి మెరుగ్గా ఉంది. బ్యాంకుల వద్ద సరిపడా ద్రవ్యలభ్యత ఉంది.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 08
ఫిబ్రవరి 2025

## వివాహ వేడుకలో మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్





మర్రిగూడ, సూర్య న్యూస్ టుడే ప్రతినిధి ఫిబ్రవరి 7
బి ఆర్ ఎస్ పార్టీ ములుగు జిల్లా నాయకులు భూక్య జంపన్న ఆహ్వానం మేరకు ములుగు జిల్లాలోని సమ్మక్క సారక్క అమ్మవారిని దర్శించుకున్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, మర్రిగూడ మాజీ ఎంపీపీ అనంతరాజు గౌడ్. అనంతరం,బరిగలాని పల్లి గ్రామంలో వీరబోయిన రాజేందర్ ముదిరాజ్ సోదరుడి కుమార్తె వివాహంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు భూక్య జంపన్న,వీరబోయిన రాజేందర్, జానీ తదితరులు పాల్గొన్నారు.

## రాజేష్ మీకు సోమవారం డబ్బులు వేస్తానని చెప్పాడు.

**విద్యార్థినిపై స్కూల్ బస్సు డ్రైవర్ లైంగిక దాడి, ఫోక్సో కేసు నమోదు**

మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 7 ఈనెల 4వతేది నాడు ఓ స్కూలుకు చెందిన బస్సులో విద్యార్థులను మంచాల మండలం కాగజ్ ఘాట్ గ్రామంలో ఉన్న సిరి నేచర్ రిసార్ట్ కి పిక్నిక్ తీసుకువెళ్లారు. అక్కడ 6 సంవత్సరాల వయసున్న విద్యార్థిని పై అదేస్కూల్ బస్సు డ్రైవర్ బాత్రూంలో లైంగిక దాడి చేశారని, విద్యార్థిని తల్లికి విషయం చెప్పగా పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్న తల్లి శుక్రవారం మంచాల పోలీస్ స్టేషన్ లో స్కూల్ బస్సు నడుపుతున్న డ్రైవర్ పై ఫిర్యాదు చేసింది. విద్యార్థిని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫోక్సో ప్రకారం కేసు నమోదు చేశారు. బాధితురాలు ఎస్సీ కులానికి చెందినవారు కావడం వలన ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కూడా కేసులో పెట్టడం జరిగిందని, ప్రస్తుతం కేసు దర్యాప్తు జరుగుతుందని మంచాల ఇన్స్పెక్టర్ ఏ మధు తెలిపారు.

## లయోలా మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ను వెంటనే అరెస్టు చేయాలి

**ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు మస్కు అరుణ డిమాండ్ ఓకే**

**మైనర్ బాలిక విద్యార్థినిపై లైంగిక దాడి బాధాకరం**



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 07):. ఇబ్రహీంపట్నంలో మైనర్ బాలిక విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడిన లయోల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ దినవన రావు ను చట్టపరంగా అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఐద్వ రాష్ట్ర కమిటీ సభ్యులు మస్కు అరుణ డిమాండ్ చేశారు. శుక్రవారం అనంతరం.. ఆమె ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన గురువే, మైనర్ బాలికలపై లైంగిక దాడికి పాల్పడడం చాలా దుర్మార్గమన్నారు. గురువే దైవం, గురువును తల్లిదండ్రుల కన్న ఎక్కువ గౌరవించి పూజిస్తారు. అటువంటి ఉపాధ్యాయులు బాలికలపై ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడితే సభ్య సమాజానికి తలదించుకునేలా ఉందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని అన్నారు.

# విద్యార్థికి చదువు తరగని గని డాక్టర్ అంజయ్య





మునుగోడు, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి శుక్రవారం మునుగోడు మండలంలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మునుగోడు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పలివెలలో పదవ తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సాయి సంజీవని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి ప్రభుత్వ పాఠశాలలో చదివి విద్యార్థులకు లాస్ట్ మినిట్ రివిజన్ బుక్ పరీక్షలకు ఉపయోగపడే విధంగా పి ఆర్ ఆర్ ఫౌండేషన్ స్టడీ మెటీరియల్ అందించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులతో గత స్మృతులను గుర్తు చేసుకుని అవకాశాన్ని కల్పించిన పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు కు ప్రత్యేక ధన్యవాదాలు. నేడు బాబాసాహెబ్ అంబేద్కర్ సతీమణి అయిన రామా బాయ్ జయంతి సందర్భంగా జ్ఞానం వర్ధిల్లాలని విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజికంగా చైతన్యం చేస్తూ విద్యతో పాటు సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని మార్పు దిశగా ప్రయత్నం చేస్తున్న పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు కృషి అభినందనీయమని ఆయన అన్నారు. నేటి సమాజంలో కోట్ల రూపాయలు సంపాదించి విలాసవంతమైన జీవితం గడిపేవారు చాలామంది ఉన్నారు కానీ సొసైటీ కోసం విద్యార్థులకు జ్ఞానం కోసం సమాజ మార్పు కోసం ప్రయత్నించే వారు అరుదుగా ఉంటారు అందులో పి ఆర్ ఆర్ చైర్మన్ చేల్లం పాండురంగారావు ఉంటారని ఆయన అన్నారు. కొంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల పలివెల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో కలిసి మాట్లాడిన సందర్భంగా వారిలో చురుకుదనం నైపుణ్యత చాలా కనిపించావని వారికోసం భవిష్యత్తులో పి ఆర్ ఆర్ ఫౌండేషన్ నిర్వహించే కార్యక్రమాలలో ప్రత్యక్షంగా పరోక్షంగా సాయి సంజీవని హాస్పిటల్ పాత్ర వైద్యంతో పాటు విద్యారంగంలో కూడా ఉంటుందని ఆయన అన్నారు. పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి విద్యాభివృద్ధికి నా వంతుగా తోడ్పాటునందించాలని లక్ష్యంతో డబ్బులు ఉన్న లేకున్నా ఎలాంటి ఆస్తులు లేకుండా ఒక ఆశయం కోసం పని చేస్తే ఖచ్చితంగా ఆశయం నెరవేరే విధంగా ఉంటుందని విద్యార్థులకు అందించిన మెటీరియల్ ద్వారా వచ్చిన ఫీడ్బ్యాగ్ ద్వారా నాకు రెట్టింపు ఉత్సవం కలుగుతుందని ఈ సంవత్సరం కూడా నల్గొండ రంగారెడ్డి మేడ్చల్ హైదరాబాద్ జిల్లాలలో సుమారు 3000 పైగా మెటీరియల్ అందించడం జరుగుతుందని ఆయన అన్నారు. అనంతరం విద్యార్థులకు సాయి సంజీవని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అంజయ్య, ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు, ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గండికోట రాజేష్ చేతుల మీదుగా విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు వెంకట్ నారాయణ,ఎండి రఫీ, రేణుక దత్తీశ్వర్,యాదయ్య, వెంకటేశ్వర్లు, సంజీవ, ఆంజనేయులు, గిరి తదితరులు పాల్గొన్నారు.

## డిండి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులుగా ముదిగొండ వెంకట్



దేవరకొండ,సూర్యటుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి7మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి( ఎమ్మార్పీఎస్) గౌరారం గ్రామ శాఖ అధ్యక్షులుగా ముదిగొండ వెంకట్ ను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు మాదిగ జర్నలిస్ట్ ఫోరం( ఎం జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నూతన గ్రామ శాఖ అధ్యక్షులుగా ఎన్నికైన ముదిగొండ వెంకట్ మాట్లాడు తూ ఎస్సి వర్గీకరణ కోసం మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో నిర్వహించే పోరాటాల్లో భాగస్వామ్యమై, మాదిగ జాతి హక్కులకై పోరడుతూ,త్వరలోనే మంద కృష్ణ మాదిగ నిర్వహించే వేల గొంతులు లక్ష డప్పులు కార్యక్రమ విజయవంతానికి కృషిచేయనున్నట్లు తెలిపారు.నా నియామకానికి సహకరించిన ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థపాక అధ్యక్షులు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ,మాదిగ జర్నలిస్ట్ ఫోరం( ఎం జె ఎఫ్ జిల్లా అధ్యక్షులు జీడిమెట్ల రవీందర్, ఎం జె ఎఫ్ జిల్లా నాయకులు దర్శనం విష్ణు, ఎమ్మార్పీఎస్ డిండి మండల అధ్యక్షులు జంతుక రేణయ్య లకు ధన్యవాదములు తెలిపారు.

## ఇబ్రహీంపట్నం లయోలా స్కూల్ పర్మిషన్ వెంటనే రద్దు చేయాలి

**ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు మందలింగం డిమాండ్**



యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 07):. ఇబ్రహీంపట్నంలో లయోలా స్కూల్ పర్మిషన్ ను వెంటనే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు మందలింగం డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యాబుద్ధులు నేర్పాల్సిన వాడే కామాంధుడుగా మారడాన్ని సమాజంలో ఇలాంటి ఉపాధ్యాయులను చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఉపాధ్యాయులను కామంతో విద్యా ర్థులకు అఘాయిత్యానికి పాల్పడిన వారిని జీవిత ఖైదీ గా ఉంచాలని కోరారు. గతంలో అతనిపై అను ఆరోపణలు ఉన్నాయన్నారు. ఆరోపణలను ఎదుర్కొంటున్న దినవనరావును చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్ చేసింది.

## ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో లయోలా స్కూల్ ముందు ధర్నా.

**మైనర్ బాలికపై అత్యాచారానికి ప్రయత్నించిన ప్రిన్సిపాల్ దినావణ్ రావు.**




ఇబ్రహీంపట్నం, సూర్యటుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 7 ఇబ్రహీంపట్నంలో లయోలా స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని ఎస్ ఎఫ్ ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్ ఎఫ్ ఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి బాయికాడి. శంకర్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కేంద్రంలోని లయోలా స్కూల్ ప్రిన్సిపాల్ దినావణరావు విద్యార్థినితో అసభ్యంగా ప్రవర్తించి అత్యాచారయత్నం చేసి లైంగిక వేధింపులు గురి చేయటం సిగ్గుచేటు చదువు చెప్పి విద్యా బుద్ధులు నేర్పి విజ్ఞాన వంతులుగా తీర్చిదిద్దాల్సిన ప్రధానోపాధ్యాయులు కామాంతో మైనర్ బాలికల పైన లైంగికంగా వేధించి లోబర్చుకోవాలని ప్రయత్నం చేసిన తీరు ఉపాధ్యాయ వృత్తినే భ్రష్టు పట్టించే విధంగా ఉందని ఆరోపించారు. విద్యార్థులకు మంచి చెడులు ఏమిటో నేర్పి సమాజానికి మార్గనిర్దేశం చేయాల్సిన మాస్టారు మానవత్వాన్ని వీడి మదమెక్కి వ్యవహరించాడు. విద్యార్థినిలను లోబర్చుకొని అత్యాచారం చేసినట్లుగా ఆరోపణలున్నాయి. కాబట్టి ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలి.ప్రిన్సిపాల్ పై ఫోక్సో కేసు నమోదు చేశారు.తన పై కేసు నమోదు చేయటమే కాదు లయోలా స్కూల్ యొక్క గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు చరణ్, శ్రీకాంత్, జిల్లా కమిటీ సభ్యులు విప్లవ్,డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు బి. వంశీ, ఇ.తరంగ్ , నాయకులు లక్ష్మణ్ , విక్రమ్ ,వర్షిత్, రాజేష్, అఖిల్, సంపత్, ముబిన్, వినీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్లను పరిశీలించిన జిల్లాకలెక్టర్



రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 7 రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ లో గల ఈవీఎం గోడౌన్ ను జిల్లాకలెక్టర్ సి.నారాయణ రెడ్డి శుక్రవారం నాడు సందర్శించారు. సాధారణ పరిశీలన ప్రక్రియలో భాగంగా క్షేత్ర స్థాయి సందర్శన జరిపారు. ఈవీఎం గోడౌన్ కు వేసిన సీళ్లను పరిశీలించి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వివి.ప్యాట్లు, ఇతర ఎన్నికల సామాగ్రిని భద్రపరిచిన తీరును తనిఖీ చేశారు. ఈవీఎం గోడౌన్ వద్ద పోలీసు బందోబస్తు తీరును పరిశీలించారు. కలెక్టర్ వెంట రాజేందర్ నగర్ ఆర్డీఓ వెంకట్ రెడ్డి, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
శనివారం 08 ఫిబ్రవరి 2025

# సేఫ్టీ మోకులు ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలి

చండూరు ఎక్సైజ్ ఇంచార్జ్ సిఐ కుర్మ నాయకులు



చండూర్ ఫిబ్రవరి 7 (సూర్య టుడే):

సేఫ్టీ మోకులు ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలని చండూరు ఎక్సైజ్ ఇంచార్జ్ సిఐ కుర్మ నాయకులు , తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. శుక్రవారం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో సేఫ్టీ మోకులపై గీత కార్మికులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సేఫ్టీ మోకులు వినియోగించడం వలన ప్రతి గీత కార్మికుడు తాటి చెట్టు ఎక్కేటప్పుడు ప్రమాదం నుండి బయటపడాలంటే కాటమయ్య రక్షణ కవచం చాలా అవసరమని ప్రతి గీత కార్మికుడు వినియోగించుకోవాలని వారు తెలిపారు. సేఫ్టీ మోకులు లేకపోవడం వలన చాలామంది గీత కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని వారు అన్నారు. కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కిట్టు ఒక వరమని వారు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కల్పించినఈ అవకాశాన్ని గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని వారు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల కోసం సేఫ్టీ మోకులపై తీసుకున్న నిర్ణయాన్ని గీత కార్మికులు అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు రామారావు, రాకేష్,ఎక్సైజ్ కానిస్టేబుల్ ప్రభాకర్, నల్లగొండ టీంట్రైనర్స్ వీరయ్య, శంకర్, గీత కార్మికులు అంజయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# పుస్తె మెట్టెలు బహుకరణ.

- నిరుపేదలకు సహాయం అందించడం ఆనందంగా ఉంటుంది
- బిఆర్ఎస్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ



కొత్తూరు, సూర్య టుడే (ఫిబ్రవరి 7)నిరుపేదలకు తన వంతు సహాయం అందించడానికి ఎల్లప్పుడూ ముందుంటాడు. సత్యనారాయణ గ్రామంలో ఎవరికైనా అవసరం ఉందని తెలిస్తే తన వంతు సాయం అందిస్తూ చేదోడువాదోడుగా నిలుస్తున్నాడు. గ్రామంలో ఏ నీరు పేద పెళ్లి జరిగిన పుస్తెమెట్టలను అందిస్తూ ప్రజలకు భరోసానిస్తున్నాడు. ఎస్ బి పల్లి గ్రామానికి చెందిన నిరుపేద వివాహానికి పుస్తె మెట్టెలు అందచేసి తన దాతృత్వాన్ని మరో మారు చాటుకున్నాడు. బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ. మండలంలోని ఎస్ బి పల్లి గ్రామానికి చెందిన దండు రాములు అనారోగ్యం తో మృతి చెందగా అతని కుమారుడు శేఖర్ వివాహానికి శుక్రవారం పెళ్లి కూతురికి అవసరమైన పుస్తె మెట్టలను అందించాడు. తన స్వగృహంలో తల్లితో కలిసి ఆయన పెళ్లి కుమారుని కుటుంబ సభ్యులకు అందజేశాడు. సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ మాట్లాడుతూ.. నిరుపేదలకు సహాయం చేయడంలో ఎంతో ఆనందం ఉంటుంది అని సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ ఏమ్మె అజయ్, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు కుమ్మరిగూడెం పాండు, అంబటి కృష్ణయ్య, ఎమ్మె వెంకటయ్య, దండు తిరుపతయ్య, కృష్ణయ్య, దోసాడు అంజయ్య తదితరులు ఉన్నారు.

# నేడు ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశం

ఇబ్రహీంపట్నం, మండల పార్టీ అధ్యక్షుడు చిలకల బుగ్గ రాములు.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 7నేడు ఉదయం 10:00 గంటలకు ఇబ్రహీంపట్నంలోని శాస్త్ర గార్డెన్స్ లో జరగనున్న ఇబ్రహీంపట్నం మండల బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం మండల టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలుకల బుగ్గ రాములు అన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్, రాష్ట్ర నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి(బంటి) పాల్గొంటారని తెలిపారు. కావున పార్టీ శ్రేణులు సీనియర్ నాయకులు,ఉద్యమ నాయకులు ,యువజన నాయకులు, రైతు సంఘ నాయకులు, మహిళా నేతలు, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు, పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ అధ్యక్షు ప్రధాన కార్యదర్శులు , గ్రామాల్లో ఉన్న కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఇబ్రహీంపట్నం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చిలుకల బుగ్గరాములు, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి భాస్కర్ రెడ్డి కోరారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ యువతకు కబడ్డీ పోటీలు

కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఏఎస్పి మౌనిక.





చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 7

నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్- యువతేజం కార్యక్రమంలో భాగంగా గ్రామీణ యువత యొక్క క్రీడా నైపుణ్యాలు పెంపొందించేందుకు కబడ్డీ క్రీడలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఆసక్తి గల గ్రామీణ యువకులు తమ పేర్లను నమోదు చేసుకోగాఫిబ్రవరి 03 నుండి 09వరకు మండల స్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు మండల స్థాయి కబడ్డీ పోటీలను చింతపల్లి మండల కేంద్రంలోని సాయి సన్నిధి ఆలయానికి ఎదురుగా ఉన్న మైదానంలో ఏఎస్పీ మౌనిక హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మౌనిక మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంచడానికి క్రీడలు దోహదం చేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా సిఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ

పోటీలలో 22 టీంలు పాల్గొనగా, ప్రణవ్ గ్రూప్ చైర్మన్ బూరుగు రవి క్రీడాకారులకు జెర్సీలు, షీల్డులు అందజేశారు. చెప్పాలి పోటీలలో పాల్గొని గెలుపొందిన అభ్యర్థులకు సీఐ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ రమాకాంత్ శర్మ ,ఎంపీడీవో సుజాత, మండల విద్యాధికారి నీరుడు అంజయ్య, వివిధ పాఠశాల పిఈటిలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు, పత్రికా మిత్రులు, పోలీస్ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని సబ్ ఇన్స్పెక్టర్ బి. యాదయ్య తెలిపారు.

# ఆదర్శ్ సేవలు అందరికీ అందుబాటులో

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

కొత్తూరులో ది ఆదర్శ్ కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే






కొత్తూరు, సూర్య టుడే (ఫిబ్రవరి 07)బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శుక్రవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని పెంజర్ల రోడ్ లో ది ఆదర్శ్ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కమర్షియల్ సేవలకు రుణ సౌకర్యం ఉంటుందని వాటిని వినియోగించుకోవాలని,ముఖ్యంగా చదువుకున్న యువత స్వయం ఉపాధి కోసం ది ఆదర్శ్ బ్యాంక్ తక్కువ వడ్డీతో రుణాలను మంజూరు చేస్తుందన్నారు .ఉపయోగకరమైన ఎన్నో రకాల సేవలను అందిస్తోందని,వ్యాపారస్తులు ,రైతులు ఈ సేవలను తప్పకుండా ఉపయోగించుకోవాలన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గోపాలస్వామి మాట్లాడుతూ.. కొత్తూరులో 31వ ది ఆదర్శ్ కో ఆపరేటివ్ అర్బన్ బ్రాంచ్ అని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మదన గోపాల స్వామి,బ్రాంచ్ మేనేజర్ పి.సురేష్,ఏజీఎం శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వీరమోని దేవేందర్ ముదిరాజ్,కమ్మరి జనార్దన్ చారి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు కర్రోళ్ల సురేందర్,మాజీ సర్పంచ్ లు జగన్, అంబటి ప్రభాకర్,కొమ్ము కృష్ణ, మండల్ యూత్ అధ్యక్షుడు వన్నాడ శివశంకర్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా,ఎమ్మె సత్తయ్య, చిలక మరి నరసింహ,ఎర్రోళ్ల జగన్, విక్రమ్,నరసింహ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసాచారి కుటుంబానికి అండగా ఉంటా

5 వేలు ఆర్థిక సాయం అందజేత

కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్



యాచారం సూర్య న్యూస్ ( ఫిబ్రవరి 07):. మండల పరిధిలో మాల్ గ్రామపంచాయతీ లో ఇంద్రమ్మ కాలనీలో ముమ్మిడి శ్రీనివాసచారి అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ 5 వేలు చెక్కు అందజేశారు. శుక్రవారం అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ... పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన ముందుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లపల్లి భాస్కర్ గౌడ్, ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చిన్నోళ్ల యాదయ్య, కొప్పుల వెంకటేష్ గౌడ్, దర్శనం రాజు, కాలింగ్ శంకర్, గణేష్ గౌడ్, నరసింహ, దూసరి శివకుమార్, దేరంగుల శివ లింగం, ఇందిరమ్మ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి పాఠశాల ముందు విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోళన






జహీరాబాద్, సూర్య టుడే న్యూస్ ఫిబ్రవరి 7

పట్టణంలోని కృష్ణవేణి పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు సరైన వసతులు లేకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల ఆవరణలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ...తమపిల్లలకు పదో తరగతి చదువుతున్న వారికి ఇప్పటికీ తెలుగు, ఇంగ్లీష్ చదవడానికి కూడా రావడంలేదని, అదేవిధంగా అర్హతలేని ఉపాధ్యాయులతో విద్యాబోధన చేస్తున్నారని ఫీజులు ఏమాత్రం తక్కువ తీసుకోకుండా చదువు మాత్రం చెప్పడం లేదన్నారు. అంతే కాకుండా పాఠశాలలో వాష్ రూమ్స్, తాగునీరు సక్రమంగా లేకపోవడంతో విద్యార్థులు అనారోగ్య పాలవుతున్నారని తల్లిదండ్రులు మండిపడ్డారు. పాఠశాలకి చదువుకోనికి పంపిస్తే పాఠశాల యాజమాన్యం మాత్రం మా పిల్లల జీవితాలతో ఆటాడుకుంటుందని తల్లిదండ్రుల ఆవేదన వ్యక్తం చేశారు. క్లాస్ రూమ్ లో కిటికీలు , ఫాన్స్ సరిగా లేవని పిల్లలు చెప్తున్నారన్నారు. స్కూల్లో ప్రిన్సిపాల్ వైస్ ప్రిన్సిపాల్ ఎవ్వరు ఉండరని యాజమాన్యం సరిగా లేదని జహీరాబాద్ విద్యాధికారికి విన్నవించుకుంటే నిర్లక్ష్య సమాధానం చెప్తున్నారన్నారు. ఇకనైనా ఉన్నత విద్యాధికారులు స్పందించి స్కూల్ పై కఠిన చర్యలు తీసుకోవలని కోరారు.

# జహీరాబాద్ లో ఘనంగా రథసప్తమి వేడుకలు




జహీరాబాద్, సూర్య టుడే న్యూస్ ఫిబ్రవరి 7జహీరాబాద్ లో రథ సప్తమిని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. రథసప్తమి సందర్భంగా జహీరాబాద్ పట్టణంలోని రుపాలి ప్రకాష్ దేవగిరి నివాసంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్తైదువులను ఆహ్వానించి పసుపు, కుంకుమ ఇచ్చి సత్కరించారు.

అనంతరం లాటరీ పద్ధతిలో చీటీలు తీసి అందరికీ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో రూప దేవగిరి, సాక్షి దేవగిరి, నితాదేవసలే, కోమల్, స్వప్న, రేష్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. ప్రతి సంవత్సరం ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని నిర్వాహకులు తెలిపారు.